## తెలంగాణ విశ్వవిద్యాలయం

గ్రామీణ ప్రాంత విద్యార్థులకు సాహిత్య, సామాజిక, సాంకేతిక వైజ్ఞానిక ఉన్నత విద్యావకాశాలు అందించడమే లక్ష్యంగా యుజిసి ఆక్ట్ నెం. 28.2006 ప్రకారం తెలంగాణ విశ్వవిద్యాలయం స్థాపించబడింది. ఇది నిజామాబాదు జిల్లాలోని డిచ్‌పల్లిలో 577 ఎకరాలు గల సువిశాల భూభాగంలో నెలకొల్పబడింది. ప్రస్తుతం ఈ విశ్వవిద్యాలయానికి ఉపకులపతిగా ఆచార్య పి. సాంబయ్య, రిజిస్ట్రార్‌గా ఆచార్య కె. శివశంకర్ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. సెప్టెంబర్ 2006లో మొట్టమొదటిసారిగా ఆరుకోర్సులతో మొదలై నేడు 25 కోర్సులకు చేరింది. 2010-11 విద్యా సంవత్సరం నుంచి భిక్కనూర్ (బిటిఎస్)లో తెలంగాణ విశ్వవిద్యాలయ దక్షిణ ప్రాంగణం ప్రారంభమైంది. 2011-12 విద్యా సంవత్సరం నుంచి పిహెచ్.డి. పరిశోధనా కోర్సులను ప్రవేశపెట్టడం జరిగింది. 2012-13 విద్యా సంవత్సరం నుంచి తెలంగాణ విశ్వవిద్యాలయ అనుబంధ కళాశాలలుగా నిజామాబాద్ జిల్లాలోని డిగ్రీ, పి.జి., బి.ఎడ్. కళాశాలలు గుర్తింపు పొందాయి. 2015-16 విద్యా సంవత్సరంలో న్యాక్ అక్రిడియేషన్ B+ గుర్తింపు వచ్చింది. తెలంగాణ విశ్వవిద్యాలయ ప్రాంగణంలో విద్యార్థులకు తగిన తరగతి గదులు, సాంకేతిక, వైజ్ఞానిక, భాషా ప్రయోగశాలలు, గ్రంథాలయాలు, బాలుర-బాలికల వసతి గృహాలు, ఆరోగ్య కేంద్రాలు, చక్కని ఆటస్థలం, పచ్చని మైదానం కలవు.

## తెలుగు అధ్యయనశాఖ

తెలంగాణ విశ్వవిద్యాలయంలో ఆవిర్భావం నుంచే (సెప్టెంబర్ 2006) తెలుగు అధ్యయనశాఖ ప్రారంభమైంది. ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగుశాఖ పూర్వాధ్యక్షులు ఆచార్య కసిరెడ్డి వెంకట్‌రెడ్డి తాత్కాలిక అధ్యక్ష బాధ్యతలో తరగతులు ప్రారంభమయ్యాయి. ప్రస్తుతం కళల విభాగం పీఠాధిపతులుగా ఆచార్య పి. కనకయ్య, తెలుగు అధ్యయన శాఖాధ్యక్షులుగా డా॥ వి. త్రివేణి, పాఠ్యప్రణాళికా సంఘం చైర్‌పర్సన్‌గా డా॥ కె. లావణ్య, అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా డా॥ సిహెచ్. లక్ష్మణ చక్రవర్తి బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ డా॥ జి. బాలశ్రీనివాస మూర్తి ఉద్యోగం తెలుగు విశ్వవిద్యాలయానికి బదలాయింపు కాబడింది.

ఎం.ఎ. తెలుగు అధ్యయనశాఖలో విద్యార్థులలో సృజనాత్మకశక్తిని పెంపొందించగల విషయాలు ఉన్నాయి. తెలుగు-తెలంగాణలో ప్రాచీన, ఆధునిక సాహిత్యాలు; వ్యాకరణ, అలంకార, సౌందర్యశాస్త్రాలు; జానపద సాహిత్యంతోపాటు మాధ్యమాల అధునాతన సాంకేతిక విజ్ఞానం (కంప్యూటర్) వంటి అంశాలపై విస్తృతమైన బోధన మరియు అధ్యయనం జరుగుతుంది.

ఎం.ఎ. తెలుగు అధ్యయనంలో పట్టా పొందిన విద్యార్థులు ఇప్పటి వరకు ఉపాధ్యాయ, అధ్యాపక, వార్తారచన కంప్యూటర్ మరియు ఇతర రంగాలకు చెందిన వృత్తులలో స్థిరపడ్డారు. మరికొందరు విద్యార్థులు కళాకారులుగా, సాహితీవేత్తలుగా వెలుగొందారు. 2011-12 విద్యా సంవత్సరం నుంచి తెలుగు అధ్యయనశాఖలో పిహెచ్.డి. కోర్సు ప్రారంభమైంది. పిహెచ్.డి. పరిశోధకులు తెలుగు - తెలంగాణలో వివిధ సాహిత్యాంశాలపై; సంస్కృతి - భాష, జానపదాంశాలపై పరిశోధనలు చేస్తున్నారు.

తెలుగు అధ్యయనశాఖ ఆరంభం నుంచి అనేక సాహిత్య, అంతర్జాతీయ, జాతీయ సదస్సులు నిర్వహిస్తుంది.

1. మొట్టమొదటిసారిగా సెప్టెంబర్ 2012లో "గురజాడ జీవితం - సాహిత్యం" అనే అంశంపై సాహిత్య సదస్సు నిర్వహించింది.
2. డిసెంబర్ 2012లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం, నిజామాబాద్ జిల్లా మరియు తెలంగాణ విశ్వవిద్యాలయం సంయుక్తంగా 4వ ప్రపంచ తెలుగు మహాసభలను నిర్వహించింది.
3. డిసెంబర్ 2012లో 4వ ప్రపంచ తెలుగు మహాసభల సందర్భంగా "ఇందూరు తెలుగు సాహిత్యం" అనే అంశంపై సాహిత్య సదస్సు నిర్వహించింది.
4. డిసెంబర్ 2012లో 4వ ప్రపంచ తెలుగు మహాసభల సందర్భంగా "ఇందూరు చరిత్ర, సంస్కృతి, జానపద సాహిత్యం, కళలు" అనే అంశంపై సాహిత్య సదస్సు నిర్వహించింది.
5. నవంబర్ 2013లో 'కాళోజీ ప్రస్థానం - సాహిత్య పరిమళం' అనే అంశంపై రెండు రోజుల జాతీయ సదస్సు నిర్వహించింది.
6. మార్చి 2014లో "జాషువా కవిత్వం- ఆధునిక సామాజిక భావజాలం" అనే అంశంపై చర్చా వేదిక నిర్వహించింది.
7. మార్చి 2014లో "జాషువా సాహిత్యం-సమగ్ర స్వరూపం" అనే అంశంపై జాతీయ సదస్సు నిర్వహించింది.
8. ఫిబ్రవరి 2016లో "తెలంగాణ మహిళా కవిత్వం-విస్తృతి" అనే అంశంపై రెండు రోజుల జాతీయ సదస్సు నిర్వహించింది.
9. ఏప్రిల్ 2017లో "దేవులపల్లి రామానుజారావు జీవితం - సాహిత్యం" అనే అంశంపై సాహిత్య సదస్సు నిర్వహించింది.
10. డిసెంబర్ 2017లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, నిజామాబాద్ జిల్లా మరియు తెలంగాణ విశ్వవిద్యాలయం సంయుక్తంగా ప్రపంచ తెలుగు మహాసభలను నిర్వహించింది.
11. డిసెంబర్ 2017లో ప్రపంచ తెలుగు మహాసభల సందర్భంగా "తెలంగాణ సాంస్కృతిక వికాసం - వివిధ దృక్కోణాలు" (భాష సాహిత్యం, చరిత్ర, జానపద కళలు, సమాజం) అనే అంశంపై రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు నిర్వహించింది

## తెలంగాణ సాహిత్య అకాడమీ

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత సాహిత్య అకాడమీ ప్రారంభించాలని ముఖ్యమంత్రి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు సంకల్పించారు. మే 2017లో తెలంగాణ సాహిత్య అకాడమీని ఏర్పాటు చేసి డా॥ నందిని సిధారెడ్డిని అధ్యక్షులుగా, డా॥ ఏనుగు నర్సింహా రెడ్డిని కార్యదర్శిగా నియమించారు. దేశంలోనే అత్యున్నత సాహితీ సంస్థగా రూపుదిద్దుకొనే విధంగా నవ తరానికి దిశా నిర్దేశం చేసే వేదికగా తెలంగాణ సాహిత్య అకాడమీ తన కార్యక్రమాలను చేపడుతుంది. సాహిత్య సదస్సులను నిర్వహించడం, పూర్వ కవుల పుస్తకాలను ప్రచురించడం, అజ్ఞాత కవులను వెలుగులోకి తీసుకొనిరావడం వంటి లక్ష్యాలతో ముందుకు సాగుతుంది.

తెలంగాణ సాహిత్య అకాడమీ లోగోను సిద్ధిపేటకు చెందిన ప్రముఖ చిత్ర కారుడు, శిల్పి శ్రీ ఎం.బి. రమణారెడ్డి రూపొందించారు. ఈ లోగో మధ్యలో ఫిలిగ్రీ శైలిలో హంసను చిత్రించారు. హంస ముక్కు స్థానంలో పాళి కనిపిస్తుంది. హంస కింద పుస్తకం పుటలను నీటి అలలుగా చిత్రించారు. లోగో పై భాగంలోని తెలంగాణ చిత్రపటంలో సాహిత్య వృక్షం శాఖోపశాఖలుగా విస్తరిస్తున్నట్లు ప్రతికాత్మకంగా పొందుపరిచారు. లోగో మధ్యలో పాల్కురి సోమన పద్యభాగం "సరసమై బరిగిన జాను తెనుగు" అనే పద్య పదాన్ని ప్రముఖంగా చేర్చారు.

తెలంగాణ సాహిత్య అకాడమీ డిసెంబర్ 2017లో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ప్రపంచ తెలుగు మహాసభలను నిర్వహించింది.

1. ప్రపంచ తెలుగు మహాసభల ద్వారా తెలంగాణ జాతిని, ఖ్యాతిని ప్రపంచానికి పరిచయం చేసింది.
2. తెలుగు భాషాభివృద్ధిలో తెలంగాణ సాహిత్యమూర్తుల కృషికి తగిన గౌరవాన్ని కల్పించింది. వారి మహత్తర సేవలను కొనియాడింది. వారి పుస్తకాలను ప్రచురణ రూపంలోకి తీసుకొని వచ్చింది.
3. వివిధ దేశాలలో, వివిధ రాష్ట్రాలలో స్థిర పడిన తెలుగు భాషాభిమానులందరి మధ్య సుహృద్భావ సంబంధాలను నెలకొల్పింది.
4. ప్రత్యేక ప్రచురణలు తెలంగాణ దృక్పథంతో నూతన అధ్యయనానికి తెరతీసింది.
5. సాహిత్య సదస్సులు నూతన రీతులకు నాంది పలికాయి. కొత్త తరానికి సాహిత్య స్ఫూర్తిని అందించాయి.
6. ఆధునిక సమాజ అవసరాలకు అనుగుణంగా తెలుగును అభివృద్ధి చేయడానికి సభలు మార్గ నిర్దేశం చేశాయి. అన్ని రంగాల్లో వ్యవహారాలు తెలుగు భాషలో జరిగేందుకు బాటలు పడ్డాయి.
7. ఈ సభల ద్వారా తెలంగాణ ప్రజల్లో సాహిత్య, సాంస్కృతిక ఉత్తేజం వెల్లి విరుస్తుంది.

## ‘కథా రచన’ – ఒక్కరోజు కార్యశాల
## ఉద్దేశాలు–లక్ష్యాలు

మానవుడు సంఘజీవి. సంఘంలోని రాగద్వేషాలు, ప్రతిస్పందనలు అతనిని పూర్తిగా ప్రభావితం చేస్తాయి. తద్వారా చుట్టూ ఉన్న పరిస్థితులపైన అతనికి ఒక అవగాహన ఏర్పడుతుంది. ఆ క్రమంలోనే సమాజాన్ని చైతన్య పరిచే దిశగా అతని ప్రయత్నం విస్తృతమవుతుంది. తత్ఫలితంగా అతనిలో మానవీయత ద్యోతకమవుతుంది. దీనిని ప్రదర్శించడానికి వివిధ కళా సాహిత్యాల ఆశ్రయం పొందుతాడు. తన సృజనాత్మకతతో సాహిత్యాన్ని ఒక సాధనంగా అలవరుచుకుంటాడు. తద్వారా గొప్ప రచయితగా వెలుగొందుతాడు. సామాజిక ప్రయోజనాన్ని ఆశించే దిశలో కథా రచనను పూర్తి స్థాయిలో వినియోగించుకుంటాడు. భండారు అచ్చమాంబతో ఈ కథా సాహిత్యం నూట ఇరవై సంవత్సరాల చరిత్రకు చేరింది. నాటి నుంచి నేటి వరకు వేల లక్షల కథలు వెలువరింపబడ్డాయి.

మంచి కథల్లో “క్లుప్తత, అనుభూతి ఐక్యత, సంఘర్షణ, నిర్మాణ సౌష్ఠవం” అనే లక్షణాలు కనిపిస్తాయి. “క్లుప్తత” అంటే కథా విస్తరణ తక్కువగా ఉండడం అని అనుకుంటాం. క్లుప్తత అంటే సంక్షిప్తంగా ఉండటం కాదు. కథాంశంతో సంబంధం లేని ఇతర వర్ణనలు లేకుండా ఉండడమే క్లుప్తత అనిపించుకుంటుంది. “అనుభూతి ఐక్యత” అంటే కథాంశం అంతా ఒకే సంఘటనలో నిలిచి ఉండాలి. ఒకే సంఘటనకు పరిమితంగా పాత్రలను చిత్రించాలి. ప్రధాన సంఘటన, పాత్రలో గుణాత్మక మార్పుకు కారణభూతమయ్యే విధంగా ఉండాలి. “సంఘర్షణ” అనేది ఇద్దరు వ్యక్తుల మధ్య గాని, రెండు అంశాల మధ్యగాని, రెండు భావాల మధ్యగాని, రెండు వర్గాల మధ్యగాని తప్పకుండా ఉంటుంది. మంచి కథకు సంఘర్షణ ఒక లక్షణం. “నిర్మాణ సౌష్ఠవం” అంటే కథలోని కథకు చక్కని నిర్మాణం ఉండడం అని అర్థం. దీనినే విమర్శకులు ప్లాట్ **(Plot)** అంటారు. నిర్మాణం ద్వారానే కథాంశం పాఠకుని మనసును తాకుతుంది.

మంచి లక్షణాలు గల కథలను సాహిత్య విద్యార్థులకు పరిచయం చేయాలని అనుకుంటున్నాం. వివిధ పాఠ్యాంశాల బోధనతో పాటుగా సృజన సాహిత్యంలో మెలకువలను నేర్పించాలని అనుకుంటున్నాం. వారిని సృజనకారులుగా తీర్చిదిద్దడానికి “కథా రచన” ఒక్కరోజు కార్యశాలను నిర్వహిస్తున్నాం. దీని ద్వారా విద్యార్థులు కథారచనలో వస్తు విశ్లేషణలు, శైలీ శిల్పాదులు, కథన రీతులను తెలుసుకొని కథారచనకు పూనుకుంటారని భావిస్తున్నాం.





ముఖ్య సంయోజకులు:

| ఆచార్య పి. సాంబయ్య | డా॥ నందిని సిధారెడ్డి |
|---|---|
| ఉపకులపతి, | అధ్యక్షులు, |
| తెలంగాణ విశ్వవిద్యాలయం | తెలంగాణ సాహిత్య అకాడమీ |

సంయోజకులు:

| ఆచార్య కె. శివశంకర్ | డా॥ ఏనుగు నర్సింహా రెడ్డి |
|---|---|
| రిజిస్ట్రార్, | కార్యదర్శి, |
| తెలంగాణ విశ్వవిద్యాలయం | తెలంగాణ సాహిత్య అకాడమీ |

సంచాలకులు:

**డా॥ వి. త్రివేణి**
విభాగాధిపతి,
తెలుగు అధ్యయనశాఖ

సహ సంచాలకులు:

| డా॥ కె. లావణ్య | డా॥ సిహెచ్. లక్ష్మణ చక్రవర్తి |
|---|---|
| చైర్ పర్సన్, పాఠ్యప్రణాళికా సంఘం | అసిస్టెంట్ ప్రొఫెసర్ |
| తెలుగు అధ్యయనశాఖ | తెలుగు అధ్యయనశాఖ |

# ఆహ్వానం

# తెలుగు అధ్యయనశాఖ
# తెలంగాణ విశ్వవిద్యాలయం
**డిచ్‌పల్లి, నిజామాబాద్ - 503 322**

**మరియు**

# తెలంగాణ సాహిత్య అకాడమీ
**హైదరాబాద్ - 500 001**

**సంయుక్త ఆధ్వర్యంలో...**

## ఒక్క రోజు కార్యశాల

# కథా రచన

**తేది: 14 మార్చి, 2018 బుధవారం**

**వేదిక: సమావేశ మందిరం, విశ్వవిద్యాలయ న్యాయ కళాశాల**

సంచాలకులు:

**డా॥ వి. త్రివేణి**
విభాగాధిపతి,
తెలుగు అధ్యయనశాఖ

సహ సంచాలకులు:

| డా॥ కె. లావణ్య | డా॥ సిహెచ్. లక్ష్మణ చక్రవర్తి |
|---|---|
| చైర్ పర్సన్, పాఠ్యప్రణాళికా సంఘం | అసిస్టెంట్ ప్రొఫెసర్ |
| తెలుగు అధ్యయనశాఖ | తెలుగు అధ్యయనశాఖ |